మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 19-10-2025 | సంపుటి : 14 | సంచిక :133 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 19-10-2025 | Volume :14 | Issue:133 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## బీసీ రాజ్యాధికారం కోసం

# ఉద్యమాలు చేద్దాం:




**ఇంటర్నెట్ డెస్క్, అక్టోబర్ 18 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ (బీసీ బంద్)' లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు.బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమీషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు

2లో



# గ్రూప్-2 ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

**హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే హైదరాబాద్)** గ్రూప్-2 పరీక్షలో విజేతలకు ఇవాళ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. విద్యార్థి, నిరుద్యోగ యువత ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్న సీఎం.. అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారం చెలాయించిన వాళ్లు ఒక్కక్షణం కూడా నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ పలు అంశాలపై మాట్లాడారు.

అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేం గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేశాం. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఇవాళ నియామక పత్రాలను అందిస్తున్నాం.' అని సీఎం రేవంత్ అన్నారు.'మిమ్మల్ని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత టీజీపీఎస్సీ తీసుకుంది. మీరు.. మేము వేరు కాదు. మీరే మేము.. మేమే మీరు. చీకటి రోజులు పోవాలి.. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రూప్ 1 విషయంలో సమస్యలన్నింటినీ ఎదుర్కొని నియామక పత్రాలు అందజేశాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. గత పాలకులు ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి ఏ వ్యవస్థ మాకు లేదు.. మా వ్యవస్థనే మీరు.. ఆ వ్యవస్థలో మీరే మా కుటుంబ సభ్యులు. ఇప్పటి వరకు మీరు సామాన్యులు.. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్స్. మీ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా పనిచేయాలి. దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. నిస్సహాయులకు సహాయం చేయండి.. పేదలకు అండగా నిలవండి. గత పాలకుల పాపాల పుట్ట పగులుతోంది. వాళ్ల దోపిడీ గురించి మేం చెప్పడం కాదు..వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే వాళ్లు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెంటిమెంట్ తో మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్నారు. అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగ ఉండాలి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి. సమర్ధవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలి.' అని కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

# మరో బీసీ ఉద్యమాన్ని చేపడతాం:



**ఇంటర్నెట్ డెస్క్, అక్టోబర్ 18 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీల బంద్‌కు మద్దతుగా ఆటోలతో ర్యాలీగా బయల్దేరి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాట్లాడారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. యూనైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు.బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదని కవిత విమర్శించారు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదని చెప్పారు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని.. అందుకే కోర్టు జీవో ను కొట్టేసిందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముంది? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదని.. బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోందని ఫైర్ అయ్యారు. బీసీ

2లో

## బీఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్.

దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసని, అధికారంలేదన్న అసహనంతో కేబినెట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్గత కుమ్ములాటలు కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై కట్టుకథలు అల్లి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత పాలనా వైఫల్యాలను

2లో



# పద్మశ్రీ అవార్డు గ్రహీత

## మొగులయ్యకు కేటీఆర్ అండ



**హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే హైదరాబాద్)** ఇంటి స్థల సమస్య, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. ఈరోజు (శనివారం) కేటీఆర్‌ను మొగులయ్య కలిశారు. ఈ సందర్భంగా తన సమస్యను మాజీ మంత్రికి వివరించారు మొగులయ్య. తాను కట్టుకున్న ఇంటి గోడలను కబ్జాదారులు కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

2లో

# సరైన సమయంలో సరైన నిర్ణయం



**పాట్నా: అక్టోబర్ 18 (నమస్తే హైదరాబాద్)** జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ విషయంలోనూ ప్రజలు లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారంనాడు జరిగిన మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు 1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్ముకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమ వెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు.జమ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య

2లో

# బీసీ బంద్‌లో కిందపడిపోయిన వి.హనుమంతరావు..

**హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే హైదరాబాద్)** అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారుఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బీసీ రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేద్దాం:

సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు.
కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల ముసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది %వాదీజ% మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## బీసీ ఉద్యమాన్ని చేపడతాం: కవిత

రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధిగా పనిచేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.మానవహారంలో పాల్గొన్న యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ.. '78 ఏళ్లుగా బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు బీసీ లను మోసం చేస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామాలు చేస్తోంది. రాష్ట్రపతి వద్ద బిల్లును పాస్ చేయించకుండా బీజేపీ కూడా నాటకాలు ఆడుతోంది. బీఆర్ఎస్ కూడా కులగణన చేయకుండా మోసం చేసింది. జూబ్లీహిల్స్ లో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ నాటకం చేస్తోంది. ఏ పార్టీ కూడా బీసీలకు మంచి చేయటం లేదు. బీసీలు మూడో ఫ్రంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దొంగ మాటలు చెప్పే పార్టీలకు బీసీలంతా బుద్ధి చెప్పే రోజు వస్తుంది. రిజర్వేషన్ల విషయంలో తూతూ మంత్రంగా చేతులు దులుపుకునే ప్రయత్నం చేయవద్దు. బీసీలు మీ చెప్పు చేతల్లో లేరు. మీ పాపాల లెక్కను మేము రాసుకుంటాం. బీసీలను మోసం చేస్తున్న అన్ని పార్టీలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతాం. బీసీల పట్ల మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం' అని వ్యాఖ్యానించారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మొగులయ్యకు కేటీఆర్ అండ

తనకు గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడి తమ కుటుంబానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. కంటి చికిత్స చేయిస్తానంటూ హామీ ఇచ్చారు. కేటీఆర్‌ను కలిసిన మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గత ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు మొగులయ్య వివరించారు. తాను కట్టుకున్న గోడలను, ఇంటిని కూడా కూలగొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీఆర్‌ను కోరారు. అనేకసార్లు కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తనకు పరిష్కారం దొరకలేదని, తనకు అండగా నిలవాలని మొగులయ్య కోరారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## బీఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్.

దాచేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలిపారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులందరిదీ ఒకటే జెండా, ఒకటే అజెండా అని, గత 20 నెలల్లో రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. తమ పాలన అభివృద్ధే లక్ష్యంగా నడుస్తుందని, ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణకు రావడం తమ కృషికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత కుమ్ములాటల్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై బురద చల్లడం మానాలని హితవు పలికారువిజ్ఞులైన ప్రజలు మీ మైండ్ గేమ్‌లను నమ్మరని గుర్తుంచుకోవాలని, రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో రూ.12, 864 కోట్ల ఎఫ్‌డీఐలు తెలంగాణకు వచ్చాయన్నారు. 33 శాతం పెరుగుదలతో దేశంలో టాప్ 3 అర్బన్ ఎఫ్‌డీఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఉందని తెలిపారు. పరిశ్రమల జీఎస్‌వీఏ రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందని, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువని పేర్కొన్నారు.

## జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణపై సరైన సమయంలో నిర్ణయం

పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్నాయని అమిత్‌షా చెప్పారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొచ్చని అన్నారు. కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమయంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు. ప్రజలు ఓర్పుతో ఉండాలని కోరారు. వారి న్యాయపరమైన డిమాండ్లపై మంచి తీర్మానం జరుగుతుందని వివరించారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విడుదల అవకాశాలపై అడిగినప్పుడు, ప్రజల డిమాండ్లపైనే తాను మాట్లాడుతున్నానని, వ్యక్తుల డిమాండ్ల గురించి కాదని అన్నారు. ఆయనకు (వాంగ్‌చుక్) సంబంధించిన కేసు కోర్టు ముందు ఉందని, సాక్ష్యాల ఆధారంగా కోర్టు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

## సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే జనగామ జిల్లా 3వ మహాసభ విజయవంతం చేయాలి

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)**దేవరుప్పుల మండల సింగరాజుపల్లి తుమ్మ గార్డెన్లో నేడు జరగబోయే తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరగబోయే జనగాం జిల్లా మూడవ మహాసభ విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న అన్ని వర్గాల ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.
ఈ మహాసభకు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి శ్రీ చాగంటి వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై, పంచాయితీ ఉద్యోగుల సమస్యలు, వేతన సవరణలు, శాశ్వతీకరణ, భద్రతా చర్యలు మరియు ఉద్యోగ హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రసంగించనున్నారు.
ఈకార్యక్రమానికి జనగామ జిల్లా సిఐటియు అధ్యక్షులు శ్రీ రాపర్తి రాజు జిల్లా అధ్యక్షులు శ్రీ బత్తిని వెంకన్న,జిల్లా కార్యదర్శి శ్రీ నారోజు రాంచందర్,జిల్లా కోశాధికారి శ్రీ బస్వా రాంచందర్ దేవరుప్పుల మండల అధ్యక్షులు సంగి కరుణాకర్,
మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి వెంకటరెడ్డి
మండల ఉపాధ్యక్షులు గానగాని ఉప్పలయ మరియు ఐలయ్య




ప్రత్యేకంగా పాల్గొని సభను విజయవంతం చేయనున్నారు.
జిల్లాలోని అన్ని పంచాయితీ ఉద్యోగులు ఐక్యంగా ఈ మహాసభలో పాల్గొని తమ ఐక్యతను, సమైక్యతను బలపరచాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.

## బీసీ రిజర్వేషన్లు42% వెంటనే అమలు చేయాలి-బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)




**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** కూకట్ పల్లి అక్టోబర్ 18 న బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలనీ, బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)సభ్యులు తొట్ల పరమేష్, కొహీర్ నాగరాజు, దాదే వెంకట్ తేళ్ల హరికృష్ణలు అన్నారు. తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ, శనివారం చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా, కేపీహెచ్ బీ రోడ్ నెంబర్ 1, గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో, జీవో నెంబరు 9 ను విడుదల చేసి ఎన్నికలకు సిద్ధం కాగా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చట్టబద్ధత కల్పించకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. తెలంగాణలో బీసీ వర్గాల సంక్షేమం కోసం జర్నలిస్టులు ఫ్రంట్ లైన్‌లో పనిచేసి సాధించిన విజయాలు గుర్తించాలన్నారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ సాధనానికి కూడా ఇదే కృషి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ లు నామాల శ్రీధర్ శ్రీకాంత్, గాదె లక్ష్మణ్ గౌడ్, కిషోర్ భాస్కర్ చారి, నరసింహ శంకర్ గోపీకురుమ చంద్రశేఖర్ రాము, హరి వెంకటేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని బీసీ సంఘాల పిలుపుమేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ,సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ, ఎమ్మార్పీఎస్ పలు వివిధ పార్టీల సంఘాల నాయకులు భారీ ఎత్తున ప్రధాన చౌరస్తాలో చేరుకొని వాణిజ్య వ్యాపార సంస్థలు పెట్రోలు బంకులు వైన్ షాపులు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా షాపులు మూసివేశారు. ఈ సందర్భంగా పలు వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే బీసీల ఉద్యమం వ్యక్తుల ప్రయోజనాల కోసం కాదని బీసీ వ్యవస్థకు మేలు జరిగే ఉద్యమం అని అన్నారు. ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు వచ్చినందుకు చాలా సంతోషకరమన్నారు. బీసీల ఆత్మ అభిమానాన్ని దెబ్బతీసే బీసీల రిజర్వేషన్లను తగ్గించాలని కుట్రలు చేసే వాళ్లకు బుద్ధి చెప్పేలా బీసీల ఉద్యమించే సమయం ప్రసన్నమైందన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల బి సి నాయకులు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి



**తిరుమలగిరి అక్టోబర్ 18 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** బీసీ రిజర్వేషన్ 42 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి గవర్నర్కు పంపడం జరిగింది ఇక్కడ రాష్ట్ర గవర్నర్ అక్కడ కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించకుండా బీసీలను వారి రిజర్వేషన్లను వారి హక్కులను వారి వాటా వారి కావాలని అనేక దఫాలుగా బీసీలు పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరు ఎత్తినట్టైనా లేదు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా బీసీ లు కుల సంఘాలు ప్రజా సంఘాలు ముఖ్యంగా సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున రాష్ట్ర బంద్కు పిలుపు ఇచ్చి తక్షణమే బీసీ బిల్లు ఆమోదించాలని రాష్ట్ర గవర్నర్ ను కలవడానికి పోతే సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులను గేటు ముందు నిలబెట్టి అక్రమ అరెస్టులు చేయించి సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని అక్రమ అరెస్టులను ఖండిస్తూ అరెస్టు చేసిన సిపిఎం మరియు బీసీ నాయకులను విడుదల చేసి బీసీ రిజర్వేషన్ కు సహకరించి తక్షణమే అమలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తా ఉంది బీసీ రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయకపోతే తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్తేమి కాదు ఆనాడు సాయిధరైతంగా పోరాటంలో తొలి అమరుడు బీసీ దొడ్డి కొమురయ్య భూమి బుక్ కోసం పోరాడిన తొలి మహిళ చాకలి ఐలమ్మ బీసీ అన్నగారిన వర్గాల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న బీసీ బందగి మారోజు వీరన్న బెల్లి లలితక్క తొలి దేశా ఉద్యమకారుడు సాంబశివుడు అనేకమంది అమరులు ఈ దేశం కోసం ఈ దేశ సార్వభౌమత్వం కోసం అన్నగారిన ప్రజల బాగు కోసం అనేక పోరాటాలు నిర్వహించి అమరులైన త్యాగాల గడ్డ తెలంగాణ ఈ తెలంగాణ ప్రజలు తలుచుకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనే తలకిందులు చేయగలవు అందుకే సిపిఎం పార్టీగా మేము చెబుతున్నాం తక్షణమే బీసీ బిల్లును ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం మీరు ఆమోదించ చేయకపోతే ఈ రాష్ట్రంలో బీసీ బిల్లు కోసం ఉద్యమాలు నిరంతరం కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఇట్లు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య

## లయన్స్ క్లబ్ తిరుమలగిరి సేవలు అభినందనీయం



**అక్టోబర్ 18 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** :లయన్స్ క్లబ్ తిరుమలగిరి ఆధ్వర్యంలో నాగారం మండలం, మామిడి పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల లో లయన్ బొడ్డు సుంధర్ ఆర్థిక సహాయం తో విద్యార్థుల కు టై, బెల్టులు గ్రామీణ వైద్యుడు మురళి మామిడి పెల్లి సహాయంతో ఐడెంటి)కార్డ్స్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమం లో లయన్ క్లబ్ అధ్యక్షులు డా. మురళీధర్, సెక్రటరీ డా రమేష్ నాయక్, క్లబ్ ట్రెజరర్ బి సుంధర్, జలగం రామచంద్రన్ గౌడ్, కృష్ణమాచారి, గిరి గౌడ్, నాగచారి, మురళీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

## దేవరుప్పుల లో స్వచ్ఛందంగా బందులో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా అమలు చేసి తీరవాల్సిందేనని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు దేవరుప్పుల మండలం కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు వాణిజ్య వ్యాపార సంస్థలు విద్యా సంస్థలు పెట్రోల్ బంకుల స్వచ్ఛందంగా మూసి వేశారు.తీగల దయాకర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు అమలుకు అడ్డుపడుతున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కుట్రలను తిప్పుకొట్టాలని అన్నారు. బీసీలకు 42 శాతం ఇచ్చేదాకా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై కొట్లాడుతామని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో కదం తొక్కిన బీసీలు-కోదాడలో బీసీ బంద్ విజయవంతం.

**నమస్తే హైదరాబాద**బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల న్యాయమైన వాటా కోసం చేపట్టిన బంద్ శనివారం కోదాడలో విజయవంతమైంది. బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు కోదాడలో కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి, సిపిఐ, సిపిఎం,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, గిరిజన,మైనార్టీ, విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి తరలివచ్చి షాపులను బందు చేయించి ధర్నా నిర్వహించారు. సమాజంలో 60 శాతం ఉన్న బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మినమేషాలు లెక్కబెట్టకుండా రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలన్నారు. ధర్నా కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి లో బీసీ బంద్ విజయవంతం, స్వచ్ఛందంగా బందుకు సహకరించిన వ్యాపారులు






**తిరుమలగిరి అక్టోబర్ 18 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో

స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలు, బీసీ కుల సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల, బిఆర్ఎస్,కాంగ్రెస్ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయడం జరిగిందని, ఈ బందుకు మండలంలోని విద్యాలయాలు, వ్యాపార సంస్థలు, వాణిజ్య సంస్థలు, వీధి వ్యాపారులు, కార్మికులు, కర్షకులు, వివిధ కులవృత్తిదారులు స్వచ్ఛందంగా సహకరించి విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కమిటీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర రైతు సంక్షేమ సమితి సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో కులగణన చేయడం జరిగిందని, 42 శాతం రిజర్వేషన్ల అమలు పరచడంలో దృఢ సంకల్పంతో ఉందని అన్నారు. బీసీ లోని అన్ని కులాలు రిజర్వేషన్లు సాధించడం కోసం కలిసి రావడం ఒక శుభా పరిణామమని అన్నారు. రిజర్వేషన్లు అమలు అయితే బీసీ లోని అన్ని వర్గాల వారికి అన్ని రంగాల్లో మంచి అవకాశాలు దక్కుతాయని అన్నారు. అదేవిధంగా తిరుమలగిరి చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే పూలే విగ్రహాన్ని ఆవిష్కరించి ఘనంగా పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, బిజెపి జిల్లా నాయకులు వై. దిన దయాల్, సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి, గిలకత్తుల రాము గౌడ్, చేను శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు కందుకూరి సోమయ్య, కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి ప్రవీణ్, మైనార్టీ నాయకులు కాశీమ్, షకీల్, బిసి కుల సంఘ నాయకులు వంగరి బ్రహ్మం , ఏమోజు రవీందర్ చారి, యల్సోజు నవీన్,ఏమోజు మధు చారి, కృష్ణమాచారి, సోమయ్య చారి, అడ్డబొట్టు చారి, కడెం మల్లయ్య యాదవ్, గాదరబోయిన లింగయ్య యాదవ్, చిలకల లింగయ్య యాదవ్, యాదగిరి, పోరెళ్ళ విప్లవ్ కుమార్,తుమ్మ చంద్రమౌళి, చింత కింది సోమనారాయణ, చింతకింది మురళి,

పులిమామిడి సోమన్న పులిమామిడి బిక్షం, పులిమాటి వెంకన్న, మోడెపు వీరయ్య, చింతకాయల సుధాకర్, నరసయ్య, రూపాని వెంకన్న, గూడూరు వెంకన్న, ముద్దంగుల యాదగిరి, అనిల్, శీలం ఉపేందర్ గౌడ్, రాజు, కాశీం, షకిల్, కృష్ణా నాయక్, ఏలే శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం ఖాయం ధీమా వ్యక్తం చేసిన బండి రమేష్.



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 50 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని పీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ విజయానికి రేపటినుండి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించనున్నట్టు ఆయన ప్రకటించారు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద శాతం అమలు చేసి తీరుతామని ఆయన అన్నారు నియోజవర్గానికి చెందిన పార్టీ నాయకుడు శివ చౌదరి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రాత్రి కేపీహెచ్బీ కాలనీ ఫోర్త్ ఫేస్ లో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఇన్చార్జి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై శివ చౌదరికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవస్థలను ధ్వంసం చేసి అభివృద్ధి అన్నది లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు వీరందరికీ రమేష్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ రిజర్వేషన్ కు తాము కట్టుబడి ఉన్నామన్నారు.బీసీ బంధుకు తమ మద్దతు ఉ ంటుందని తెలిపారు.

## బీసీ బందుకు బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ పూర్తి మద్దతు



**కాజీపేట అక్టోబర్ 18 నమస్తే హైదరాబాద్** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం బీసీ బందు నిర్వహించగా, బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ఆదేశానుసారం వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కె నాగరాజ్ ఆధ్వర్యంలో పూర్తి మద్దతు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ బీసీ బందుకు రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బిజెపి పార్టీలు అధికారంలో ఉండి బందుకు మద్దతు తెలియజేస్తున్నామనీ ప్రజలను మోసం చేస్తున్నారు, బిసి లకు అన్యాయం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి బీసీ ప్రజలు ఇకనైనా మేల్కొని బీసీలకు న్యాయం చేసే వారు ఎవరు, అన్యాయం చేసే వారు ఎవరని గుర్తించాలన్నారు, బీసీ హక్కులకై పోరాటం చేస్తున్న బీసీల అందరికీ బహుజన సమాజ్ పార్టీ పక్షాన అండగా ఉంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఇన్చార్జిల్లు జన్ను అనిల్ కుమార్ , వస్కుల ప్రవీణ్, ఉ పాధ్యక్షులు వనం మహేందర్, కోశాధికారి పోలేపాక రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి పోలేపాక లోకేష్, వర్ధన్నపేట అధ్యక్షులు పోలేపాక శ్రీధర్, ప్రధాన కార్యదర్శి వాస్కుల కుమారస్వామి, బస్కే రజిని తదితరులు పాల్గొన్నారు..

## జై బీసీ జై జై బీసీ అని పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో టీపీసీసీ ఆధ్వర్యంలో పీసీసీ చీఫ్,ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం హుడా కేఫ్ గంగారాం రాజీవ్ గాంధీ విగ్రహం నుండి చందానగర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఎంబిసీ డెవలప్మెంట్ కార్పొరేటర్ చైర్మన్ జెరిపేటి జైపాల్, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్,శ్రీమతి పూజిత గౌడ్ పాల్గొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ బీసీలు ఈ దేశ సామాజిక,ఆర్థిక బలానికి వెన్నెముక అని, వారిని సమాన హక్కులు,అవకాశాలు కల్పించకపోతే నిజమైన సామాజిక న్యాయం సాధ్యం కాదు అని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బీసీ సమాజ అభ్యున్నతికి కట్టుబడి ఉందని అన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా రంగంలో బీసీలకు సముచిత భాగస్వామ్యం ఇవ్వాలని, బీసీ రిజర్వేషన్ల పెంపు, వర్గీకరణ అమలు చేసి రాజకీయాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్లతో తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మద్దతు తెలిపిందని తెలిపారు.

## బీసీ జేఏసీ బంద్ కు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ లో బైక్ ర్యాలీ

### ు మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో



**ఉప్పల్, అక్టోబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలని శనివారం బీసీ సంఘాల ఇచ్చిన పిలుపుమేరకు మల్కాజిగిరి పార్లమెంట్ ఉ ప్పల్ తెలుగుదేశం పార్టీ ర్యాలీ నిర్వహించి బంద్ ను జయప్రదం చేయడం జరిగినది. మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ర్యాలీలో ఉప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షులు ప్రకాష్ తిక్క, చిల్కానగర్ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంతకల్లా అశోక్, సీనియర్ నాయకులు కల్లూరి వేణు, రామంతపూర్ డివిజన్ కాంట్రాస్టర్ కార్పొరేటర్ గిరి మహారాజ్, కొట్టాల బాలరాజ్, డాన్ బిక్షపతి, తోట అశోక్, సుధాకర్, నర్సింగ్ రావు, కిషన్ గౌడ్, రైడర్ రాజు నాయకులు బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందికంటి అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రతినిధిత్వంలో 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ ఉద్యమం సామాజిక న్యాయం, సమానత్వం మరియు సమగ్ర అభివృద్ధి అనే విలువలపై ఆధారపడి ఉందని వారు స్పష్టం చేశారు.

ప్రభుత్వం బీసీ వర్గాలకు అన్ని రంగాల్లో తగిన వాటా కల్పించాలన్న తమ వాగ్దానాన్ని నెరవేర్చాలని వారు కోరారు.

# బీసీ రిజర్వేషన్లకు బీజేపీ, బీఆర్ఎస్ నే అడ్డంకి..!

**– ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**

**–'బీసీ' బంద్ సంపూర్ణం.. ప్రశాంతం..పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు**





**ఉప్పల్, అక్టోబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం కూడా చేయడం జరిగిందన్నారు. కానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకుండా బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుకున్నాయని ఆరోపించారు. ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు.

ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీసీ బంద్ సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది.

కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి తాఫిక్ ,డివిజన్ అధ్యక్షులు రఫిక్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,నామ్ రాజీ రెడ్డి,లుకాస్,అలీం,మెంగ శోభ,బుల్లెట్ అశోక్,భాస్కర్ గంగపుత్ర,జిల్లు బిరాన్,ముత్యాల బాబు రావు,పూస సత్తయ్య,షాగా శ్రీధర్,చిన్న జంగయ్య,పెద్ద జంగయ్య,సత్తి రెడ్డి,పోలిశెట్టి సుధాకర్,మిట్టు గౌడ్,గొలుసుల స్వామి సందీప్ .భాస్కర్ జి స్వామి,సాయి యాదవ్,నయీమ్,అరుణ్ సాయి,కశ్మల్లా శంకర్,నాగ మల్లయ్య ,డేవిడ్,వెంకట్ రెడ్డి,నాగేశ్వరావు,మధు బాబు,,బ్రహ్మ చారి,సచిన్,నర్సిములు చారి,పాండురంగ చారి,యాదగిరి,అనిల్,పాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయాలి.

### టిపిసిసి మాజీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా





**నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బిడ్డలు తలపెట్టిన బందు కార్యక్రమంలో టీపీసీసీ మాజీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ బాషా పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అట్టడుగు వర్గాల స్థితిగతులు తెలుసుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో అట్టి బిల్లు ప్రవేశపెట్టకుండా బీసీలకు రాజకీయ,ఉద్యోగ,ఉపాధి రంగాలలో రిజర్వేషన్ కల్పించడంలో మోకాలు అడ్డుతూ బీసీలకు అన్యాయం చేస్తుందని అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మరియు అన్ని రాజకీయా పార్టీల మద్దతుతో నిర్వహించిన

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయాలని డిమాండ్ తో నిర్వహించిన బంద్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు సంపూర్ణ మద్దతు తెలిపి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధిలోని సాయి హిల్స్ కాలనీ అశోషియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని కాలనీ వాసులతో కలిసి కాలనీ పరిశుభ్రత లో భాగంగా రోడ్కి ఇరువైపులా వున్న గడ్డిని,పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ శ్రమదాన కార్యక్రమం లో కాలనీ అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్, మోహన్ రెడ్డి, భానుశేఖర్, రాంలింగారెడ్డి,రాజేశ్వరి,వేణుగోపాల్, హరి, అశోక్ రెడ్డి, పోతురాజు,రాకేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మహేష్, రఘు, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే

ప్రభుత్వాలు పట్టించుకోకపోతే రాష్ట్రంలో అగ్గి రాజేస్తాం


బంద్ లో భాగంగా ఉప్పల్ ఆర్టీసీ డిపో ముందు నిరసన తెలిపిన డి. రాజారాం యాదవ్




**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** 42 శాతం బీసీ రిజర్వేషన్లకు న్యాయపరమైన అడ్డంకులు ఎదురు కావడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీసీ జేఏసీ కో చైర్మన్ రాజారామ్ యాదవ్ అన్నారు. అసలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇష్టం లేదని ఆయన ఆరోపించారు. బీసీల రిజర్వేషన్ అంశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే పరిష్కరించాలని రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆగ మేఘాల మీద ఆర్డినెన్స్ తెచ్చి అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన బీసీ ప్రధానినని చెప్పుకుంటున్న మోడీ బీసీ రిజర్వేషన్ల అంశంపై రాజ్యాంగ సవరణకు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. బీసీలు ఈ దేశంలో ఏం పాపం చేశారని రాజారామ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. శనివారం నాడు బంద్ లో భాగంగా హైదరాబాదు ఉప్పల్ డిపో ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు సంజీవ్ నాయక్, యాదవ జేఏసీ కన్వీనర్ మేకల రాములు యాదవ్, బీసీ జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ గుండెబోయిన అయోధ్య యాదవ్, బీసీ జర్నలిస్టుల ఫోరం ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి రాజు, ఎంబీసీ కులాల అధ్యక్షుడు నిమ్మల వీరన్న, వివిధ పార్టీలు, కుల సంఘాలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విద్యుత్ శాఖ ఏ ఈ అమర్ సింగ్ నాయక్

### రాజేంద్రనగర్ లో ఏసీబీ అదికారుల సోదాలు...



**నమస్తే హైదరాబాద్):** హిమాయత్ సాగర్ విద్యుత్ శాఖ ఏ ఈ అమర్ సింగ్ నాయక్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు.ఓ కాంట్రాక్టర్ నుండి 40 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ ఏఈ హైదరాబాద్ రెంజ్ 2 డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో కొనసాగుతున్న రైడ్స్. గతంలో "ఉప్పు నుంతల మండల కేంద్ర సబ్ స్టేషన్ ఏఈ గా పనిచేసిన అమర్ సింగ్ నాయక్". గతంలో కూడా ఇతనిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. ఎట్టకేలకు శనివారంఏసీబీ వారికి చిక్కిన ఒక అవినీతి ట్రిమ్మింగ్లం అని చెప్పుకోవచ్చు. ఇతనిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి ఇతను ఎక్కడ పని చేసిన చెయ్యి తడపందే ఫైల్ జరగదు పనికాదు అని ఆరోపణలు ఉన్నాయి. శనివారం బాధితుని ఫిర్యాదు మేరకు ఏసీబీ వలలో చిక్కిన విద్యుత్ అధికారి ఏఈ గా నిధులు నిర్వహిస్తున్న అమర్ సింగ్ నాయక్ ఏసిపి వలలో చిక్కారు ఏసిపి కస్టడికి తీసుకున్నారు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని ఏసీబీ అధికారులు తెలిపారు.

## మల్లాపూర్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంధుమల్లాపూర్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం







**ఉప్పల్, అక్టోబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** వెనుకబడిన వర్గాలకు 42% శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాలని కోరుతూ, బీసీ జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా శనివారం మల్లాపూర్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మల్లాపూర్ లో బందుబీసీ జేఏసీ ఆధ్వర్యంలో మల్లాపూర్ లో బంద్ విజయవంతమైంది. మల్లాపూర్ ఎలిఫెంట్ బ్రిడ్జి వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు మల్లాపూర్ ప్రధాన రహదారిపై తెరిచి ఉన్న దుకాణ సముదాయాలను మూసి వేయించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ బీసీ జేఏసీ నాయకులు కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ జనాభాలో సగభాగానికి పైన 60 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కోసం జీవో 9 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడంతో బీసీలు రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది అగ్రవర్ణాల వ్యక్తులు హైకోర్టు సుప్రీంకోర్టును ఆశ్రయించి బీసీల రాజకీయ ఎదుగుదలకు గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరి సహకారంతో బీసీలకు న్యాయంగా రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాడుతామని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగాలతో పాటు చట్ట సభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు విశ్రమించమని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు స్థానిక ఎన్నికలకే పరిమితం కాకుండా విద్య, ఉద్యోగాలతో పాటు చట్ట సభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ బీసీ జేఏసీ నాయకులు కేశవరం ఆంజనేయులు,వాసు గౌడ్, అల్లాడి కృష్ణ, సాయి గౌడ్, హమాలీ శ్రీను, చేగుల్లా మల్లేష్, రాపోలు సతీష్, కుర్మయ్య, సనాల రవి,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్, హబ్సిగూడ లో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ నిరసన ర్యాలీ






**ఉప్పల్ అక్టోబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** వెనుకబడిన వర్గాలకు 42% శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర బంద్, బంద్ ఫర్ జస్టిస్ పిలుపుకు మద్దతు పలికిన బీజేపీ సందర్భంలో శనివారం రామంతపూర్, హబ్సిగూడల లో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి ఊరేగింపులు తీసి బంద్ కు మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు. హబ్సిగూడ రామంతపూర్ లలో ఉన్న వాణిజ్య సంస్థలు, బ్యాంకులు, హొటల్స్, పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా బందును పాటించారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు , రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగల సంతోష్ గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్, సోమశేఖర్ గౌడ్, రేవు నరసింహ కురుమ, వల్లపు జగన్ యాదవ్,తాళ్ల బాలకృష్ణ గౌడ్, వెంపటి శ్రీనివాస్, రఘుపతి గౌడ్,శాగా రవి, మోహన్ కృష్ణ, కుమారస్వామి, పలుగుల అంజయ్య పటేల్, దర్శనల సుధాకర్, వేముల తిరుపతయ్య, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ యాదవ్, మల్లేష్ యాదవ్, బాసర్ల లింగం, వెంకటేష్ గుప్తా, పడిగం నగేష్, నారాయణ దాస్,తమ్మలి రవి, నిరంజన్ గౌడ్, బొడ్డుపల్లి ఆనంద్, పర్వతాలు, శ్యామ్, సురేష్లి మహిళా నాయకురాలు అంబాటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగా గౌడ్, మరియు బీసీ సంఘాల నాయకులు, పలు కుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ నాయకుల నియామకం:ఏఐసీసీ అబ్సర్వర్ డా. అంజలి నింబాల్కర్









**ఉప్పల్,అక్టోబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** కార్యకర్తల అభిప్రాయం మేరకే పార్టీ నాయకుల నియామకం జరుగుతుందని ఏఐసీసీ అబ్సర్వర్ డాక్టర్ అంజలి నింబాల్కర్ పేర్కొన్నారు. పార్టీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీల ఆలోచన మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా నాయకత్వ నియామకం జరుగుతుందన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఉప్పల్‌లోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశానికి ఏఐసీసీ అబ్సర్వర్ డా. అంజలి నింబాల్కర్ విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బూత్ స్థాయి నుంచి పై వరకు అందరి అభిప్రాయాలకు తీసుకున్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ ,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,ఎస్ సి సెల్,ఓ బి సి సెల్ నాయకులు ఉప్పల్ నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.




## దొడ్డ సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర సిపిఐ నాయకులు పల్ల వెంకట్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్):** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామంలో సురేష్ బాబు సంతాప సభలో పాల్గొన్న పల్లా వెంకటరెడ్డి, మాట్లాడుతూ దొడ్డ సురేష్ బాబు మంచితనం మానవత్వం ఉన్న వ్యక్తి ఎవరికీ ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చే ఆప్త మిత్రుడు వారి మరణం చాలా బాధాకరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను ఆయన ఆశయాలను చిలుకూరు గ్రామ ప్రజలు యువకులు స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లో ముందుండి నడపాలని కొనియాడారు.

# ఉప్పల్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గంలో బంద్ విజయవంతం

## – బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని జేఏసీ నేతల హెచ్చరిక








**ఉప్పల్, అక్టోబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** బి.సీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై శనివారం బి.సి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు బీ.సీ జేఏసీ ఉప్పల్ ఆధ్వర్యంలో ఉప్పల్, చిల్కానగర్, రామంతపూర్,మల్లాపూర్ తదితర డివిజన్లలో బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది. తెలంగాణ రాష్ట్ర సాధనకై సబ్బన్న వర్గాల ప్రజలు కదిలిన రీతిలో నేడు బీసీ బిడ్డలంతా స్వచ్ఛందంగా, శాంతియుతంగా, సంపూర్ణంగా బంద్ నిర్వహించారు. వ్యాపార సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, కంపెనీలు, కార్యాలయాలు పూర్తిగా మూతపడ్డాయి,ఆర్టీసీ బస్సులు తిరగలేదు. ఈ బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంస్థలు మద్దతు పలికి బందులో సంపూర్ణంగా పాల్గొన్నారు. మొదట ఉదయం 5 గంటలకే బీసీ జేఏసీ ఉప్పల్ నాయకుల ఆధ్వర్యంలో ఉప్పల్ బస్ డిపో ఎదురుగా ధర్నా నిర్వహించి, బస్సులను నడవకుండా పూర్తిగా ఆపివేయడం జరిగింది. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిని స్తంభింప చేయడం జరిగింది. అనంతరం బి.సి జేఏసీ ఉప్పల్ నాయకులంతా ఉప్పల్ , చిలకా నగర్ , రామంతపూర్, మల్లాపూర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి 500 మందితో ప్రదర్శనగా బైక్ ర్యాలీలు నిర్వహించి ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహ వద్ద సమావేశం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నేతలు మాట్లాడుతూ సమాజంలో అరవై శాతంగా ఉన్న బీసీ జనాభా కు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వర్తింపజేయాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాలని కోరారు. ఇప్పటికైనా తమిళనాడు తరహాలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని పలువురు నేతలు కోరారు. దీనికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఓట్లు మావే సీట్లు మాకే!, బంద్ ఫర్ జస్టిస్ ! అనే నినాదాలతో బీసీ ప్రజలంతా సబ్బన్న వర్గాలు అన్ని ప్రాంతాల నుంచి కదిలి ఉప్పల్ రింగ్ రోడ్ లోని రోడ్డుపై బైఠాయించారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు కళ్ళు తెరిచి వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఉత్తర్వులు అమలుపరిచేలా చర్యలు గైకొనాలి అని డిమాండ్ చేశారు. ఈ పోరాటం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు కొనసాగుతుందని బి.సీ బిడ్డలంతా ఐక్యంగా పోరాడుతామని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ ద్వంద నీతిని వీడి బీసీలకు రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కృషి చేసి సాధించాలని కోరారు. ఈనాటి బందులో పాల్గొన్న బీసీ బిడ్డలంతా ఐక్యంగా, క్రమశిక్షణతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతియుతంగా బంధు నిర్వహించడం బీసీల ఐక్యతకు నిదర్శనం అని పలువురు నేతలు తెలిపారు. ఈనాటి తెలంగాణ బందును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బీసీ జేఏసీ ఉప్పల్ తరుపున కృతజ్ఞతలు తెలియపరిచారు. ఉప్పల్ బీసీ జేఏసీ నేతలు నేర్ధం భాస్కర్ గౌడ్( తెలంగాణ ఉద్యమకారుడు), దేవసాని బాలచందర్, గడ్డం సాయికిరణ్, అంబటి జగదీష్ ముదిరాజ్, పి వెంకటేష్, గజ్జల సత్యరాజ్ గౌడ్, తెలంగాణ సంపత్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, విట్టల్, పిట్టల నరేష్, సంఘీ స్వామి యాదవ్,
తిరుపతి, గోనే శ్రీకాంత్, యాదయ్య ప్రసాద్ లతోపాటు అఖిలపక్ష నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలకొండ గ్రామంలో పార్టీలకు అతీతంగా సంపూర్ణంగా బీసీ బందు ప్రకటించిన గ్రామస్తులు..

బీసీ బిల్లును వెంటనే ఆమోదించాలి. కలకొండ చింతపల్లి వెంకటయ్య గౌడ్



**నమస్తే హైదరాబాద్)** మాడుగుల మండలం కలకొండ గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర కొబ్బరికాయ కొట్టి 42 శాతం రిజర్వేషన్ కోసం చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో కలకొండ గ్రామ రోడ్డుపై బైఠాయించి కేంద్ర బిజెపి ప్రభుత్వనికి వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కలకొండ గ్రామ చింతపల్లి వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి బి.సిలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి జీవో నంబర్ 9 ను తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టి బీ.సీలకు న్యాయం చేయాలని ఎంతో కృషి చేసారని డిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర వేలాది మందితోధర్నానిర్వహించినప్పటికీ కూడా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని తెలంగాణ నుండి 8 మంది ఎంపీలు మరియు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో విఫలం అయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలోబీసీ నాయకులు బచ్చమోని మల్లేష్ యాదవ్, సుమన్ గౌడ్. మల్లేష్ గౌడ్. వెంకట యాదవ్. కర్ణాకర్. అంబోజు జంగయ్య. నాగిళ్ల తానేష్. బూరెల శేఖర్. పూన్న సతీష్. నాగేష్. గుండాల వెంకటయ్య. డోకి సాయిలు. యాదయ్య. సత్యనారి. శీను. నాగేష్. చంద్రయ్య. పులి సైదులు. శ్రీశైలం. గోరట్ల శ్రీశైలం. ఆమీన్. రజా నాయక్. లక్ష్మణ్ నాయక్ ఉడతల వెంకటయ్య. అంజి. మీసేవ విష్ణు. కలకొండ గ్రామవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేంతవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎమ్మార్పీఎస్ పోరాడుతుంది


పంగ ప్రణయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్)** :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం బీసీ జేఏసీ రాష్ట్ర వ్యాప్త బాంద్ కు పిలుపునిచ్చినటువంటి నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గారు.. సంపూర్ణంగా బంద్ లో భాగస్వామ్యం కావాలని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది, అందులో భాగంగా ఈరోజు మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా మరియు జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ ఆధ్వర్యంలో ఉప్పల్ బస్ డిపో వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలియచేయడం జరిగింది
ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ శ్రేణులు పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడుతూ..
కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, వామపక్షాలు, సంపూర్ణంగా మద్దతు తెలిపిన కూడా సమస్య పరిష్కారం కాకపోవడానికి కారణమేందో ఈ యొక్క పార్టీలు తెలపాలని ఆయన ప్రశ్నించారు? 52% జనాభా కలిగిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని, అదేవిధంగా బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపే బాధ్యత తీసుకోవాలని గుర్తు చేస్తున్నాం. ఇక్కడ మాటలు చెబుతున్న బిఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పోరాటాన్ని కొనసాగించాలని కోరుతున్నాం, రాజ్యాంగం 50% రిజర్వేషన్లకు మాత్రమే పరిమిత అని చెబుతున్న సాకులు సరైనవి కావని అగ్రకులాలకు జనాభాకు మించి 10% జనాభాకు మించి కల్పించడం దేనికి సంకేతం? తమిళనాడు రాష్ట్రంలో 69% రిజర్వేషన్లు అమలవుతున్నప్పుడు, దేశానికి ఒకే రాజ్యాంగం ఉండాలని జమ్మూ కాశ్మీర్ అంశంలో ఆర్టికల్ 370 డి రద్దు చేస్తూ అనేక సందర్భాలలో ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణలు చేస్తున్నటువంటి పరిస్థితుల్లో ఈ యొక్క 42% రిజర్వేషన్ కు కూడా 9 షెడ్యూల్ చేర్చి, పార్లమెంటు ద్వారా చట్టబద్ధత కల్పించి బీసీలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ తరఫున విజ్ఞప్తి చేస్తున్న డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో వారి ధర్మమైన న్యాయమైన సత్యమైన పోరాటంలో ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో భాగస్వామ్యం అవుతూ 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు ముందు వరుసలో ఉంటామని అన్నారు ఈ బంద్ లో ఎమ్మార్పీఎస్ మేడిపల్లి మండల అధ్యక్షులు బండారి సాయి , మైసగాళ్ళ శివ మాదిగ , చిన్నిగాళ్ల శ్రీకాంత్ మాదిగ , ఎర్రమైసిగారి రాజు , దనగాళ్ళ సురేష్ , శివ , రమేష్ మరియు బీసీ యువజన సంఘం నాయకులూ వర్కాల శివ కిషోర్ గౌడ్ , వివిధ సంఘాల నాయకులూ పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన... మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..



**(నమస్తే హైదరాబాద్)** శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్వహిస్తున్న బందులో భాగంగా కల్వకుర్తి పట్టణం బస్ డిపో, ఆమనగల్ బసా డిపో ఎదుట మరియు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం అంబేడ్కర్ విగ్రహం ముందు నిర్వహించిన ధర్నాలలో శనివారం మంత్రి జూపల్లి కృష్ణారావు , కల్వకుర్తి శాసనసభ్యులు కశిరెడ్డి నారాయణరెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపిస్తే తీర్మానాన్ని ఆమోదించకుండా తప్పించుకున్నారని ఆయన మండిపడ్డారు. ఈ లక్ష్య సాధన కోసం ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని, యావత్తు బిసి సమాజం సంఘటితం కావాల్సిన అవసరం ఉందని మంత్రి మరియు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ . కార్మిక నాయకుడు ఆనంద్ కుమార్. మార్కెట్ వైస్ చైర్మన్ రమాకాంత్. కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయకుమార్. శ్రీకాంత్ రెడ్డి. చైర్మన్ ఎడమ సత్యం. బిజెపి టిఆర్ఎస్ వివిధ పార్టీ నాయకులు స్వచ్ఛంద బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి.

మెజార్టీ ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలి.

ఆర్. కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు కాసాని శివ.




**(నమస్తే హైదరాబాద్)** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నడిగూడెం, మండలం నడిగూడెం మండల కేంద్రంలో శనివారం18-10-2025న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీ సంఘాల పిలుపుమేరకు మండలం నలుమూలల నుంచి బీసీ బిడ్డలు, అనుబంధ సంఘాలు భారీ ఎత్తున ర్యాలీ చేసి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తలపెట్టిన బందును విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్. కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు కాసాని శివ పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలన లో ""మాట తప్పని"" మడిమ తిప్పని " అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ బిడ్డల యోగక్షేమాలను దృష్టిలో ఉంచుకొని అసెంబ్లీలో (అఖిల పక్షంతో ) అందరి ఆమోదంతో, కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో 42% బిల్లు కొరకు అసెంబ్లీలో చట్టం చేయడం జరిగింది. దాన్ని కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్లో చేర్చకుండా బీసీ బిల్లుకు మోకాలు అడ్డుతూ బీసీలతో చెలగాటమాడుతుంది. "తస్మాత్ జాగ్రత్త" త్వరలో ఈ బిల్లును చట్టసభలో ప్రవేశపెట్టి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుంటే రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని మరోసారి ఉధృతం చేస్తాం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు కాసాని శివ, పారిశ్రామికవేత్తలు, విద్యావంతులు, పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రాలలోనే రైతుకు మద్దతు ధర.-కీసర సంతోష్ రెడ్డి.



**(నమస్తే హైదరాబాద్)** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం శనివారం మోతె మండలంలోని నామవరం - సిరికొండ గ్రామలలో పిఎసిఎస్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రలను ప్రారంభించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, సిరికొండ సింగిల్ విండో చైర్మన్ కొండపల్లి వెంకట్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి. ఇట్టి కార్యక్రమం లో అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఆక్స్ ఫోర్డ్ స్కూల్ లో ముందస్తు దీపావళి వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని పామూరు రోడ్డు లో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో ముందస్తుగా దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. బాల బాలికలు సంప్రదాయ దుస్తులతో ప్రాంగణమంతా అలరించారు. ముందస్తుగా లక్ష్మీదేవిని పూజించి తదుపరి ఆనందోత్సాహాలతో బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి.బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూనరకాసుర వధ జరిగినట్లుగా సమాజంలో ఉన్న చెడును నిర్మూలించడం కోసం అందరూ నడుం కట్టాలని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాలభాస్కరరావు మాట్లాడుతూదుష్టులను శిక్షించుటకు మంచివారిని రక్షించుటకు భగవంతుడు ఉంటాడని, కాబట్టి అందరూ వారి కర్తవ్యాలను ధర్మానుసారంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా యువజన కార్యదర్శిగా.. ఇర్రి కృష్ణారెడ్డి




**నమస్తే హైదరాబాద్ :** వైసిపి జిల్లా యువజన కార్యదర్శిగా పామూరు పట్టణానికి చెందిన ఇర్రి కృష్ణారెడ్డిని పార్టీ అధిష్టానం నియామకం చేసింది. తనకు పదవి ఇచ్చిన పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ , పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, నాయకులు కి కృతజ్ఞతలు తెలిపారు.

# జీఎస్టీ పై ర్యాలీ కార్యక్రమం




**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వం ఆదేశముల మేరకు ఆర్టీవో శటీ వి. యన్ లక్ష్మీ ఆధ్వర్యంలో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" కార్యక్రమమును వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు బైక్ ట్రాక్టర్ వాహనములతో ర్యాలీ శనివారం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీయన్ లక్ష్మీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిఎస్టి 2.0 విధానాన్ని ప్రవేశపెట్టడం మధ్యతరగతి ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ఈ విధానం వలన సగటున వాహనంపై ఇంతమునుపు ఉన్న జిఎస్టి28 శాతం నుండి 18 శాతం తీసుకురావడం వలన ప్రజలు ఎంతో లబ్ధి పొందగలరని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు జీఎస్టీ విధానంపై అవగాహన కల్పిస్తూ బైక్ , ట్రాక్టర్ రాలిని నిర్వహించారు. మోటార్ సైకిల్ షో రూమ్స్ లో జీఎస్టీ ద్వారా లబ్ధి పొందిన వారికి లక్కీ డిప్ ద్వారా గిఫ్ట్ అందజేయడం జరిగి%శీ% దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ జె.అనిల్ కుమార్ , జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ యానాది తదితరులు పాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** ఇటీవల కాలంలో కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలం దార కాని పాడు గ్రామానికి చెందిన కాపు కులానికి చెందిన యువకులపై హత్యా ప్రయత్నం చేసిన సందర్భంగా ఒక వ్యక్తి మరణం మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉ ండటంతో గుంటూరు హాస్పిటల్ చికిత్స పొందుతున్నటువంటి యువకులను భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షు రామచంద్ర యాదవ్ పరామర్శించి హత్యకు గురి అయిన కుటుంబానికి రెండు లక్షల రూపాయలనుఆర్థిక సహాయం ప్రకటించారు. 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో రామచంద్ర యాదవ్ గారికి అభినందనలు తెలిపారు. గతంలో నాగులప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మరణిస్తే ఆగ మేఘాల మీద రాష్ట్ర ముఖ్యమంత్రి హత్యకు గురైన కుటుంబాన్ని పరామర్శించగా నేడు ఉ పముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్ ఎందుకు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి హత్యకు గురైతే ఎందుకు పరామర్శించలేక పోతున్నారని ప్రశ్నించారు. వెంటనే పవన్ కళ్యాణ్ బాధితులను పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకోవాలని శ్రీనివాసులు పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు.

# లక్ష్మయ్య నాయుడు కుటుంబానికిరూ 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి



**నమస్తే హైదరాబాద్ :** మండలం లోని దార కాని పాడు గ్రామంలో, కారు గుద్ది చంపి వేసిన తిరుమల శెట్టి లక్ష్మీనాయుడు కుటుంబానికిరూ 25 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అక్టోబర్ రెండవ తేదీన, అగ్రవర్ణ అహంకారంతో, కాకర్ల హరిచంద్ర ప్రసాద్ అతనికి సహకరించిన, కాకర్ల మాధవరావు, మోటార్ సైకిల్ పై వెళుతున్న, తిరుమల శెట్టి లక్ష్మయ్య నాయుడు, వారి తమ్ములు కాకర్ల భార్గవ్, పవన్ కుమార్ లను కారుతో గుద్ది, తొక్కించారు. తిరుమల శెట్టి లక్ష్మయ్య నాయుడు అక్కడి కక్కడే చనిపోయారు. భార్గవ్, పవన్, గుంటూరు జనరల్ హాస్పిటల్ లో , చికిత్స పొందుతున్నారు. జీవితాంతం వీరు ఏ పని చేయలేరు మంచం లోనే ఉ ండాలి. ప్రభుత్వం పోలీస్ వారు, లక్ష్మీ నాయుడు మృతికి కారకులైన, హరిచంద్ర ప్రసాద్, మాధవరావు లను, కఠినంగా శిక్షించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వం పోలీసు వారు, ఉదాసీనంగా వ్యవహరించకుండా, దోషులకు శిక్షపడే ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ఈ ఘటనకు, కులం రంగు పులిమి, కేసును , నీరు గార్చే పనిచేయదని సిపిఎం పేర్కొంది. లక్ష్మీ నాయుడు కుటుంబానికి, 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, అతని భార్యకు ఉద్యోగం ఇవ్వాలని, ఐదు ఎకరాలు భూమి పంపిణీ చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. గాయపడిన భార్గవ్, పవన్ లకు, ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు, మద్దిశెట్టి జాలయ్య, దామా కృష్ణయ్య, సిపిఎం శాఖా కార్యదర్శులు, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మొక్కలను నాటిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్

**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమాన్ని పురస్కరించుకొని భారీ సైకిల్ ర్యాలీశనివారంనిర్వహించారు. ఈ సందర్భంగా టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ దామెర హిమవంశి మొక్కలు నాటారు. పట్టణంలోని టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్దకు విచ్చేసిన ఎమ్మెల్యే , సబ్ కలెక్టర్ లకుకళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ వంశీ మొక్కలు నాటారు. అనంతరం, "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ టి.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల వద్ద నుంచి ఆర్.టి.సి. డిపో వరకు భారీ సైకిల్ ర్యాలీని కొనసాగించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే , సబ్ కలెక్టర్మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, విద్యార్థులు ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కాలేజీ అధ్యాపకులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖవెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, బి.జె.పి. నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, బి.జె.పి. నాయకులు వరప్రసాద్, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, గడ్డం మాలకొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, మహేంద్ర, నారాయణం రాధాకృష్ణమాచార్యులు, మంచిరాజు మురళి, నందనవనం రామ సుబ్బారావు, చందూరు మాల్యాద్రి, పువ్వాడ నరసింహారావు, గుమ్మా




శివ, కూటకూళ్ళ కళ్యాణ్, నల్లూరి సూర్యనారాయణ, రమణ (సాయి రమణ ఎలక్ట్రానిక్స్), వలేటి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, ముచ్చు వేణు, షేక్ సలాం, కొత్తూరు వెంకట సుధీర్, కొత్తూరు వెంకట సుధాకర్, షేక్ రూబీ, పులి నాగరాజు, చుండూరి శ్రీను, భవనాసి వెంకటేశ్వర్లు మరియు అన్ని వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నేతలు, కార్యకర్తలు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చదనంతో వాయు కాలుష్యం నివారణ-ఐటీడీఏ పీవో టిశ్రీపూజ




**నమస్తే హైదరాబాద్ :** :పాడేరు, అక్టోబరు 18 పచ్చదనాన్ని నాశనం చేస్తే భవిష్యత్తు తరాలకు పర్యావరణ సమస్యలు ఏర్పడతాయని ఇన్‌చార్జి జేసీ, ఐటీడీఏ పీవో టిశ్రీపూజ అన్నారు. మూడో శనివారం పురస్కరించుకుని స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా జిల్లా కేంద్రంలో పరిశుభ్రమైన గాలి అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మొక్కలు విరివిగా నాటి వాయు కాలుష్యం లేకుండా ఉంచాలన్నారు. మానవ మనుగడకు ఎంతో ముఖ్యమైన పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ రక్షించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ... మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం సైతం స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్ర పేరిట పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాయన్నారు. వాయు కాలుష్య కాకుండా, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు. అంతకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి పీటీడీ బస్ కాంప్లెక్స్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎంవీఎస్.లోకేశ్వరరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ వి.మురళి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, ఏడీఎంహెచ్‌వో టీవీ.ప్రతాప్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ పీబీకే.పరిమిళ, పీటీడీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి జి.గౌరిశంకరరావు, అధికారులు, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర స్థానిక కలెక్టరేట్‌లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే అధికారులు, సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చే యించారు. ఈకార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కె.ప్రసాద్, సూపరింటెండెంట్ డి.లక్ష్మయ్య, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశాజనకంగా చిరు ధాన్యాలు-సమృద్ధిగా పండిన రాగి, సామ పంటలు



**జిల్లాలో 37,880 ఎకరాల్లో రాగులు**
**10,869 ఎకరాల్లో సామ సాగు**

**నమస్తే హైదరాబాద్ :** ఏజెన్సీలో ఖరీఫ్ పంటల సాగు పూర్తిగా వర్షాధారంపైనే కొనసాగుతోంది. ఈ సీజన్‌లో ప్రతికూల పరిస్థితులు ఏర్పడి వర్షాలు కురవకుంటే పంటలు దెబ్బతినే ప్రమాదముంది. కాని ఈ ఏడాది అన్నదాతల అదృష్టం బాగుండడంతో ఖరీఫ్‌లో వర్షాలు విస్తారంగా కురిశాయి. దీంతో సకాలంలో రాగులు, సామల నాట్లు పడ్డాయి. ఈ పంటలను మెట్ట ప్రాంతాల్లో సాగు చేస్తారు. దీంతో నీరు ఎంతో అవసరం అవుతుంది. అయితే వర్షాలు సమృద్ధిగా కురవడంతో ప్రస్తుతం ఈ పంటలు కంకి దశకు రాగా, మరో రెండు వారాల్లో కోతలు చేపట్టేందుకు గిరి రైతులు సిద్ధమవుతున్నారు. దీంతో ఇకపై ఎటువంటి ప్రతికూల వాతావరణం ఏర్పడినా ఏజెన్సీలో రాగులు, సామ పంటలు దెబ్బతినకుండా తమ చేతి వచ్చే అవకాశాలుండడంతో గిరి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గిరిజనులకు ప్రధాన ఆహార పంటలు రాగులు, సామగిరిజనులు వరి తర్వాత ప్రధాన ఆహార పంటగా రాగులు, సామలనే వినియోగిస్తారు. దీంతో గిరిజనులు ప్రతి ఏడాది ఖరీఫ్‌లో రాగులు, సామ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారిస్తుంటారు. అందుకే జిల్లాలో ఖరీఫ్‌లో 37,880 ఎకరాల్లో రాగులు, 10,869 ఎకరాల్లో సామ పంటలను సాగు చేస్తున్నారు. గిరిజనులు కేవలం రెండు పూటలు మాత్రమే ఆహారం తీసుకుంటారు. దానిలో వరి అన్నం తక్కువగా తీసుకోవడంతో పాటు రాగుల జావను తాగుతారు. అలాగే సామ అన్నం తింటారు. ఈ రెండు చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవడంతో కొవ్వు పెరగకపోవడంతో శరీరానికి అవసరమైన పలు పోషకాలు అందుతాయి. అయితే గిరిజనులకు వాటి వినియోగం వల్ల కలిగే లాభాలు సంపూర్ణంగా తెలియనప్పటికీ, తరతరాలుగా చిరుధాన్యాలను సాగు చేసుకుని ఆహారం తీసుకుంటుండడంతో అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. పైగా చిరుధాన్యాల సాగుకు ఖర్చు సైతం తక్కువగా ఉంటుంది. దీంతో గిరిజన రైతులు తమ ఆహార పంటగా రాగులు, సామ పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు. ఆయా పంటలకు పాలకులు మరింతగా ప్రోత్సహిస్తే తమకు ఎంతో మేలు జరుగుతుందని గిరి రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఖరీఫ్‌కు అనుకూలంగా వానలు

జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో సమృద్ధిగా వర్షాలు కురవడంతో వేసవి దుక్కి పనులు పూర్తి కాగా జూన్, జూలై నెలల్లోనూ ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవడంతో దుక్కి, దమ్ము పనులు చేపట్టారు. అలాగే దమ్ము పనులు పూర్తికావడంతో జూలైలోనే నాట్లు వేయడం ప్రారంభం కాగా ఆగస్టు ఈనెలాఖరుకు శతశాతం నాట్లు పూర్తిచేశారు. ప్రస్తుతం రాగులు, సామ పంటలు దాదాపుగా కోతకు వచ్చే స్థాయికి చేరుకున్నాయి. దీంతో ఎటు చూసినా పచ్చదనంలో మన్యంలోని పరిసరాలు కళకళలాడుతున్నాయి.

# ఘనంగా ఏ ఎమ్ సి యారవ రమాదేవి జన్మదిన వేడుకలు

**నమస్తే హైదరాబాద్ :** కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ జన్మదిన వేడుకలు పామూరులో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మహాలక్ష్మి మిల్క్ డైరీలో జన్మదిన వేడుకల కేక్ ను శనివారం సాయంత్రం టిడిపి నేతలు కట్ చేసి అందరికి తినిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ , మెంటా నరసింహారావు, తోట రవి కుమార్, కొండా నరసింహులు,దేవారపు మాల్యాద్రి చౌదరి, మోబీన మౌలాలి,బండ్ల నారాయణ, అబ్బూరి శేషయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అందరి భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర సాధన



**నమస్తే హైదరాబాద్ :** స్వర్ణాంధ్ర సాకారానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలిపై శనివారం పట్టణంలో సైకిల్ ర్యాలీ జరిగింది. దోర్నాల బస్టాండ్ నుంచి కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. అందరూ కలిసి పురవీధుల్లో సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక గడియార స్తంభం వద్ద పారిశుధ్య కార్మికులు, పార్టీ నాయకులు, పుర ప్రజలతో ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకుని అక్కడ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మెప్మా అధికారి ఎలీషా, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ షేక్ షెక్షావలి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీంఖాన్, పార్టీ డాక్టర్ల విభాగం రాష్ట్ర నాయకులు డాక్టర్ షేక్ మౌళాలి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత – సబ్ కలెక్టర్ త్రివినాగ్

మార్కాపురం రూరల్ : పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని సబ్ కలెక్టర్ త్రివినాగ్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివా రం స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్రలో బబగంగా తహసీల్దార్ చిరంజీవితో కలిసి సబ్‌కలెక్టర్ మొక్కలు నాటారు.

ఎర్రగొండపాలెం రూరల్ : జాతీయ ఉపాధి హామీ పథకంలో ఉన్న కూలీలు, ప్రజలు మొక్కలు నాటాలని ఏపీవో శైలజ, ఐటీడీఏ ఏపీవో నాగేశ్వరరావు అన్నారు. జిల్లా అధికారుల అదేశాల మేరకు శనివారం మండలంలోని నరసాయపాలెం గ్రామ కొండ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మూగ జీవాలకు ఉపయోకరమైన చిం త, మామిడి, సీతాఫలం మొక్కలను నాటారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు శ్రీనివాసరెడ్డి, రాణి, లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ లు వెంకటేష్ యాదవ్, హనుమంతు, సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

తర్లుపాడు : ప్రతి విద్యార్థి తన పుట్టినరోజు నాడు మొక్కలు నాటి పెంచి పెద్దవి చేయాలని పోషించాలని లూథరన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కేజీయా రాణి సూచించారు. పాఠశాలలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, టి.వెంకటరామిరెడ్డి, కిరణ్మయి, వెంకటయ్య, శాస్త్రి పాల్గొన్నారు.

కొనకనమిట్ల : స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహసీల్దార్ ఆవుల సురేష్ కోరారు.అనంతరం కార్యాలయానికి వచ్చిన ప్రజలు, సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ చేయించారు. కార్యక్రమంలో ఏవో ప్రకాషరావు, డీటీ అరుణ, ఆర్ఐ శ్రీనివాసరావు, పలువురు వీఆర్‌వోలు, ప్రజలు పాల్గొన్నారు.

రాచర్ల : స్వర్ణాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన జాతీయ కాలుష్య నివారణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలోని సోమిదేవిపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. నాయకులు అధికారులతో కలిసి స్వర్ణాంధ్ర సాధనకు తమ వంతు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్, పంచాయితీ కార్యదర్శి వైఎన్‌జి రంగనాయకులు, ఉపాధి హామీ ఈసీ జె నాగేశ్వరరావు, స్థానిక నాయకులు బి నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఆర్ రమణ, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.కంభం : స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం తహసీల్దార్ కిరణ్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులు, అధికారులతో కలిసి కందులాపురం సెంటర్ నుంచి కార్యాలయాల వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించి వాయు కాలుష్య నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో అబ్దుల్ సత్తార్, ఈవోఆర్డీ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.ఎర్రగొండపాలెం : పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పీ రామసుబ్బయ్య, టీడీపీ మండల నాయకులు చిట్యాల వెంగళరెడ్డి, కంచర్ల సత్యనారాయణగౌడ్, తోట మహేష్, కొత్తమాసు సుబ్రమణ్యం, చేదూరి కిశోర్, మండల పరిషత్, సచివాలయం ఉద్యోగులు, టీడీపీ, జనసేన నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు.పెద్ద దోర్నాల : మొక్కల పెంపకంతోనే కాలుష్య నివారణ సాధ్యమని ఎంపీడీవో నాసర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల అధికారులు, నాయకులు శనివారం పంచాయతీ కార్యాలయం నుంచి నటరాజ్ కూడలి వరకు స్వచ్ఛాంధ్రపై సైకిలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున నాయుడు, ఎంఈవో మస్తాన్ నాయక్, సర్పంచ్ చిత్తూరి హారిక, సొసైటీ అధ్యక్షుడు బట్టు సుధాకర్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ మాబు, నాయకులు దొడ్డా శేషాద్రి, చంటి, చెంచయ్య, షేక్ మౌలాలి పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**నమస్తే హైదరాబాద్ :** నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా పేదలకు చేయూతనందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో 18వ విడత సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధిని అందిస్తున్నారన్నారు.వైద్య చికిత్సలు, ప్రమాదాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సాయం ఊరట కలిగిస్తోంది అని పేర్కొన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూరు, పెదకూరపాడు, అమరావతి మండలాలకు చెందిన 64 మంది లబ్ధిదారులకు రూ.51,43,718 విలువైన చెక్కులను ఆయన అందజేశారు.

ఇప్పటి వరకు మొత్తం 18 విడతలుగా 666 మందికి రూ.4 కోట్లు 99 లక్షలు 17 వేల 514 రూపాయల సిఎంఆర్ఎఫ్ సాయం అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రతి పేదవాడి ఇంటి దాకా ప్రభుత్వం సహాయం చేరేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

సిఎంఆర్ఎఫ్ లాంటి పథకాలు ప్రజల జీవితాల్లో విశ్వాసాన్ని నింపుతున్నాయని, ఇది గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పరిపాలనకు నిదర్శనమన్నారు.

భవిష్యత్తులో కూడా మరిన్ని లబ్ధిదారులకు సాయం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అన్ని వర్గాలకూ కష్టాలే

**నమస్తే హైదరాబాద్ :** తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు ఆధ్వర్యంలో అనపర్తి నియోజకవర్గం పొలమూరు లో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా సంతకాల సేకరణ జరిగింది.ఈ సందర్భంగా జరిగిన రచ్చబండ కార్యక్రమం లో కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలూ కష్టాలు పడుతున్నారని వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు.అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో మాజీ శాసనసభ్యులు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి గారి అధ్యక్షతన శుక్రవారం రాత్రి రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన మంచితో పాటు కూటమి ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం దోచుకోవడానికి, దాచుకోవడానికే పనిచేస్తుందన్నారు. గూగుల్ సంస్థకు రూ.20 వేల కోట్లకు పైగా రాయితీలు ఇచ్చిన చంద్రబాబు.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు కేవలం రూ.5 వేల కోట్లు కేటాయించలేక ప్రైవేటుపరం చేస్తున్నారని దుయ్యబట్టారు. దానివల్ల పేదలకు వైద్య విద్య దూరమవుతుందని, భవిష్యత్తులో ప్రజారోగ్యానికి భరోసా ఉండదన్నారు. చంద్రబాబు సకాలంలో బిల్లులు చెల్లించకుండా ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతోందని, కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటుందని వేణు విమర్శించారు.

రూ.99 విలువైన క్వార్టర్ మద్యాన్ని రూ.130కు విక్రయిసూ్త పేదలను దోచుకుంటున్నారన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటకరణను అడ్డుకో వడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. సంతకాలు సేకరించిన తర్వాత వాటిని గవర్నర్ కిసమర్పిస్తామన్నారు. అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దోపిడీకి రాష్ట్రంలో వైద్యం, విద్యతో పాటు అన్ని రంగాలూ కుదేలు అయ్యాయన్నారు. మెడికల్ కళాశాల లను ప్రైవేటీకరణ చేయాలనే



కూటమి ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు)(అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్) ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బె ళ్ల కృష్ణా రెడ్డి,గుడాల ధనలక్ష్మి వెంకట్రావు(సర్పంచ్), సత్తి గీతావరలక్ష్మి వెంకటరెడ్డి(జడ్పీటీసీ) సత్తి సూరారెడ్డి (ఉప సర్పంచ్), సత్తి కనకా రెడ్డి (ఎంపీటీసీ సభ్యులు), సత్తి వెంకటరెడ్డి, మండ స్వామిచంద్రారెడ్డి (చందు) (గ్రామ శాఖ అధ్యక్షులు), మేడపాటి గంగిరెడ్డి (మాజీ సర్పంచ్), సత్తి అమ్మిరెడ్డి (దొరబాబు), సత్తి రామారెడ్డి(జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత), తమలంపూడి ఆదిరెడ్డి, గుడాల మాచరరావు, పంచాయతీ వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ చీరాల కార్యక్రమం లో పాల్గొన్న మద్దులూరి మాల కొండయ్య






**నమస్తే హైదరాబాద్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర%–%స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొని పరిశుభ్రమైన రాష్ట్ర నిర్మాణానికి కృషి చేయాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పిలుపునిచ్చారు.శనివారం స్థానిక యన్.ఆర్. అండ్ పి.యమ్. బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలో పురపాలక సంఘం మరియు జి.యస్.డబ్ల్యూ.ఎస్. డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రతినెల ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నదని, ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.చెత్తాచెదారం తొలగించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా రాష్ట్రాన్ని స్వచ్ఛమైన, సుస్థిరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. మన పరిసరాల పరిశుభ్రతతో పాటు మన ఆలోచనలు, మన కర్తవ్యాలు కూడా స్వచ్ఛంగా ఉండాలని సూచించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, కమిషనర్ అబ్దుల్ రషీద్, మెప్మా సీఎంఎం కొండయ్య, కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర%–%స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొని పరిశుభ్రమైన రాష్ట్ర నిర్మాణానికి కృషి చేయాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పిలుపునిచ్చారు.

శనివారం స్థానిక యన్.ఆర్. అండ్ పి.యమ్. బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలో పురపాలక సంఘం మరియు జి.యస్.డబ్ల్యూ.ఎస్. డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రతినెల ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నదని, ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.

చెత్తాచెదారం తొలగించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా రాష్ట్రాన్ని స్వచ్ఛమైన, సుస్థిరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. మన పరిసరాల పరిశుభ్రతతో పాటు మన ఆలోచనలు, మన కర్తవ్యాలు కూడా స్వచ్ఛంగా ఉండాలని సూచించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, కమిషనర్ అబ్దుల్ రషీద్, మెప్మా సీఎంఎం కొండయ్య, కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీకే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ - వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల

**–కూటమి సర్కార్ పై నిప్పులు చెరిగిన దద్దాల నారాయణ యాదవ్**

**–మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా సంతకాల సేకరణ**





**నమస్తే హైదరాబాద్ :** నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా అందించాలి,ఆయా కుటుంబాల్లోని విద్యార్థులకు కలగా మారిన వైద్యవిద్యను చేరువ చేయాలన్న ఉద్దేశ్యంతో మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన హయాంలో 17 మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టారు.అందులో ఐదింటిని పూర్తి చేశారు. ఈలోపు ప్రభుత్వం మారగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు సిద్దమైంది.ఈ క్రమంలోనే 12 మెడికల్ కళాశాలలను పీపీపీ పద్దతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు సిద్దమైందని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మండిపడ్డారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం పామూరు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో వగ్గంపల్లి పంచాయతీ మరియు చెంచిరెడ్డిపల్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇంచార్జి దద్దాల నారాయణ హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు తన హయాంలో ఒక్క మెడికల్ కళాశాల అయినా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు.వైయస్ జగన్ ఎంతో ఉన్నత ఆశయంతో తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు సిద్దమయ్యారన్నారు.కూటమి సర్కార్ తీరును నిరసిస్తూ నిర్వహిస్తున్న ఈ ఉద్యమంలో ప్రజలు కూడా సంతకం చేసి సర్కార్ తీరును ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి,రెక్కల అనిత,కల్లూరి రామిరెడ్డి,గట్ల విజయభాస్కర్ రెడ్డి,కటికల వెంకటరత్నం,ఎలిక అచ్చయ్య,గంగిరెడ్డి వెంకట్ రెడ్డి,షేక్ గయాజ్ ,జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు,షేక్ షరీఫ్,పిల్లి బాల నాగిరెడ్డి, మద్దులూరి మహేష్,తేలుకుట్ల శ్రీనివాసులు,కోడూరి రామసుబ్బారెడ్డి,పుట్లూరి రవీంద్రారెడ్డి,పాలేటి ప్రేమ్, డబ్బుగోట్టు వెంకటేష్,షేక్ ఖాజా హుస్సేన్,రాచకొండ మహేంద్ర,గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్,షేక్ నాగూర్ భాష,కాకర్ల చక్రిరావు,బాలి బోయిన పిచ్చయ్య, మేకనబోయిన కృష్ణయ్య,బాలి బోయిన మాలకొండ రాయుడు,అంబటి నాగిరెడ్డి,కుమ్మిత రమణయ్య, రాగిపిండి తిరుపతిరెడ్డి,బైరెడ్డి మహేందర్ రెడ్డి, కుమ్మిత వెంకటేశ్వర్లు,దేవిరెడ్డి బాలసుబ్బారెడ్డి,షేక్ చాంద్ బాషా,షేక్ సుభాని,ఎలియాజర్,తాతపూడి జయరావు,గుమ్మళ్ళ వెంకటేశ్వర్లు,రెక్కల సాయిసతీష్ రెడ్డి,తాతపూడి చిన్నయ్య,షేక్ రహంతుల్లా,బత్తుల దుర్గయ్య,షేక్ ఖాజా మస్తాన్, దగ్గుల వెంకటేశ్వర రెడ్డి,చిట్టేటి చిన్న,బుడంగుంట్ల బాలరాజు,పవులూరి ఆదినారాయణ చౌదరి, గుంటుపల్లి సుబ్బరామయ్య చౌదరి,దగ్గుల శ్రీనివాసరెడ్డి,తుపాకుల ఏడుకొండలు, గుంటగాని నాగేశ్వరరావు,బుడంగుండ్ల బాల గురవయ్య, శ్యామన గురుబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## మీనాక్షి చౌదరి మనసు పడ్డ స్టార్ ఎవరంటే..

తెలుగు సినీప్రియులకు ఇష్టమైన హీరోయిన్లలో మీనాక్షి చౌదరి ఒకరు. ఇటీవల టాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస హిట్స్ అందుకుంటూ ఫుల్ జోష్ మీదుంది. కానీ కొన్ని రోజులుగా ఈ బ్యూటీ సైలెంట్ అయ్యింది. హిట్ 2, లక్కీ భాస్కర్ సినిమాలతో నటిగా మంచి మార్కులు కొట్టేసిన ఈ అమ్మడు.. సంక్రాంతికి వస్తున్నాం మూవీతో మరో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టేసింది. ఈ ఏడాది ప్రారంభంలో విడుదలైన ఈ మూవీలో వెంకటేశ్, ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రలు పోషించారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీలో వెంకీ సరసన ఇద్దరు హీరోయిన్లుగా నటించగా.. భార్య భాగ్యం పాత్రలో ఐశ్వర్య, ప్రియురాలిగా మీనాక్షి చౌదరి కనిపించారు. ఇక ఈ సినిమాలో తన లుక్స్, నటనతో కట్టిపడేసింది మీనాక్షి. ఈ సినిమా తర్వాత మీనాక్షికి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం తన నెక్స్ట్ ప్రాజెక్ట్స్ షూటింగ్స్ లో బిజీగా ఉంది.ఇదిలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో మీనాక్షి చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. ఇండస్ట్రీలో తన క్రష్ ఎవరో రివీల్ చేసిన ఈ ముద్దుగుమ్మ.. తనకు కాబోయేవాడికి ఉండాల్సిన క్యాలిటీస్ సైతం బయటపెట్టింది. తనకు కాబోయే వాడి గురించి 100 విషయాలు మైండ్ లో ఉన్నాయని.. అందులో ముఖ్యంగా అతడు పొడుగ్గా ఉండాలని.. మంచి మనిషి అయి ఉండాలని తెలిపింది. అలాగే తెలివైనవాడు కూడా అయి ఉండాలని చెప్పుకొచ్చింది. తాను కాస్త హైట్ ఎక్కువ అని.. హీల్స్ వేసుకున్నప్పటికీ తన హైట్ కు మ్యాచ్ చేయాలని.. తనలాంటి మేల్ వెర్షన్ కావాలని.. అలాంటి అబ్బాయి దొరికితే పెళ్లి చేసుకుంటానని చెప్పుకొచ్చింది.ఇక ఇండస్ట్రీలో తనకు ప్రభాస్ అంటే చాలా ఇష్టమని.. ఇప్పటివరకు తెలుగులో ఆయన తన క్రష్ అని చెప్పుకొచ్చింది. ప్రభాస్ చాలా అందంగా, పొడుగ్గా ఉంటారని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం మీనాక్షి చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి. ప్రభాస్ సినిమాల విషయానికి వస్తే.. అటు మారుతి డైరెక్షన్లో రాజాసాబ్, హను దర్శకత్వంలో ఫౌజీ చిత్రంలో నటిస్తున్నారు.





## 15 రోజులు చక్కెర తీసుకోవడం ఆపండి.

భారతీయ ఇళ్లలో చక్కెరను విస్తృతంగా ఉపయోగిస్తారు.. టీ %-% కాఫీ నుంచి ప్రతి తీపి వంటకం వరకు.. పంచదారను ఉపయోగిస్తారు. అయితే, చాలా మందికి చక్కెర వినియోగం, స్వీట్ల వల్ల కలిగే ప్రమాదాల గురించి బాగా తెలుసు.. అందువల్ల, తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు చక్కెర తీసుకోవడం తగ్గించి, తీపి కోసం బెల్లం లేదా తేనె వైపు మొగ్గు చూపుతున్నారు. మరికొంతమంది అయితే.. చక్కెరను పూర్తిగా వదులుకున్నారు. మీ ఆహారం నుంచి చక్కెరను తొలగించడం వల్ల శరీరంలో గణనీయమైన మార్పులు వస్తాయని నిపుణులు కూడా చెబుతున్నారు.ఈ మార్పులు సానుకూలంగా.. ప్రతికూలంగా ఉండవచ్చు. కాబట్టి, మీరు చక్కెరను నివారించాలని చూస్తున్నట్లయితే, ఈ వార్త మీ కోసమే. 15 రోజులపాటు చక్కెర మానేసిన తర్వాత శరీరంలో సంభవించే మార్పుల గురించి తెలిస్తే మీరే షాకవుతారు.. హార్వర్డ్‌లో శిక్షణ పొందిన డాక్టర్ సౌరభ్ సేథ్ చక్కెర మానేస్తే కనిపించే మార్పులేంటో వివరించారు..ఈ మేరకు డాక్టర్ సేథ్ వీడియోను షేర్ చేశారు.

హార్వర్డ్‌లో శిక్షణ పొందిన వైద్యుడు సౌరభ్ సేథ్ తరచుగా తన సోషల్ మీడియాలో వీడియోల ద్వారా ఆరోగ్య చిట్కాలను పంచుకుంటారు.. ఈసారి, మీరు 15 రోజులు చక్కెరను వదులుకుంటే శరీరంలో సంభవించే మార్పులను ఆయన వివరించారు. అతని ప్రకారం, ఈ నిర్ణయం ప్రారంభంలో కొంచెం సవాలుగా అనిపించవచ్చు.. కానీ చివరికి, ఇది మీకు చాలా ప్రయోజనాలను అందిస్తుంది.

మీరు 15 రోజులు చక్కెర మానేస్తే ఏమవుతుంది?

చక్కెరను తగ్గించడం వల్ల చర్మపు మంట %-% కొవ్వు తగ్గుతుందని డాక్టర్ సేథి వివరిస్తున్నారు. ఇది మీ ముఖం మరింత పదునుగా.. ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఇది కాలేయంలో కొవ్వు నిల్వలను కూడా తగ్గిస్తుంది.. ఇది బొడ్డు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇంకా, కళ్ళ చుట్టూ ఉబ్బరం కూడా క్రమంగా తగ్గుతుంది.మీరు 15 రోజులు చక్కెర తినకపోతే ఈ మార్పులు కనిపిస్తాయి.

15 రోజుల పాటు చక్కెర వాడకాన్ని నివారించడం వల్ల కడుపుపై అత్యధిక ప్రభావం చూపుతుందని డాక్టర్ సేథి వివరించారు. చక్కెర వాడకాన్ని మానేయడం వల్ల ఆరోగ్యకరమైన పేగు మైక్రోబయోమ్ ఏర్పడుతుంది. ముఖంపై ఎరుపు లేదా మొటిమలు ఉన్నవారు చక్కెర వాడకాన్ని మానేసిన తర్వాత స్పష్టమైన %-% ఆరోగ్యకరమైన చర్మాన్ని అనుభవించవచ్చు.. ఎందుకంటే చక్కెర వాడకాన్ని పెంచుతుంది. చక్కెర తీసుకోవడం తగ్గించడం వల్ల మొటిమలు.. మచ్చలు క్రమంగా తగ్గుతాయి. అయితే, మొదటి కొన్ని రోజుల్లో మీరు చిరాకుగా అనిపించవచ్చు.. కానీ మీరు పట్టుదలతో ఉండాలని సూచించారు.



## వారానికి ఒక గ్లాస్ చెరకు రసం తాగితే చాలు..! నెలరోజుల్లో మీ శరీరంలో జరిగేది ఇదే..

చెరకు రసం రుచికరమైనది. తక్షణ శక్తిని అందిస్తుంది. వేసవిలో, చెమట, డే ఎండలు శరీర శక్తిని తగ్గించి, దానిని నిర్జలీకరణం చేస్తాయి. తాజా చెరకు రసం మీ శరీరాన్ని రిఫ్రెష్ చేయడానికి ఒక ఆరోగ్యకరమైన మార్గం. చెరుకు రసంలో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇన్ఫెక్షన్లను నివారించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఐరన్, మెగ్నీషియం, కాల్షియం, ఇతర ఎలక్ట్రోలైట్‌లలో సమృద్ధిగా ఉంటాయి. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చెరకు రసం బెస్ట్ అంటున్నారు.

చెరకు రసంలో పొటాషియం ఉంటుంది. ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్లను నిర్వహిస్తుంది. కాలేయం సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. చెరకు రసంలో తక్కువ మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది శరీరంలో నీరు, ఎలక్ట్రోలైట్స్ లోపాన్ని నివారిస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.

చెరకు రసంలో కొలెస్ట్రాల్ మరియు సోడియం పూర్తిగా ఉండవు. దీనివల్ల మూత్రపిండాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. దీన్ని తాగడం వల్ల మూత్రపిండాలు బలపడతాయి. మూత్ర విసర్జనకు సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి చెరకు రసం తాగడం మంచిది కాదు. దీనిలోని చక్కెర పరిమాణం అకస్మాత్తుగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది.

## తొలిపోరుకు సిద్ధమైన భారత్, ఆసీస్.. అందరి చూపు ఆ ఇద్దరిపైనే..

ఆస్ట్రేలియా వర్సెస్ భారత్ మధ్య మొదటి వన్డే పెర్త్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్ కోసం ఆస్ట్రేలియా జట్టు నుంచి చాలా మంది ఆటగాళ్లను తొలగించింది. ఆస్ట్రేలియా యువ ఆటగాళ్లను రంగంలోకి దించనుంది. ఇంతలో, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టీమిండియాకు తిరిగి వస్తున్నారు. దీనిపై అభిమానులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఈ మ్యాచ్‌కు సంబంధించిన కొన్ని వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..ఆస్ట్రేలియా ఇండియా హెడ్-టు-హెడ్ గణాంకాలు:

గత 5 సంవత్సరాలలో, ఆస్ట్రేలియా వర్సెస్ భారత్ మధ్య 10 వన్డే ఫార్మాట్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో భారత జట్టు 6 మ్యాచ్‌లలో గెలిచింది. ఆస్ట్రేలియా 4 మ్యాచ్‌లలో గెలిచింది.

ఆస్ట్రేలియా ఇండియా ఇటీవలి ప్రదర్శన..

వన్డే ఫార్మాట్‌లో టీం ఇండియా అసాధారణ ప్రదర్శన చేసింది. ఈ సంవత్సరం ఛాంపియన్స్ ట్రోఫీని కూడా గెలుచుకుంది. మరోవైపు, ఆస్ట్రేలియా అంతగా ఆకట్టుకోలేకపోయింది. గత ఐదు మ్యాచ్‌ల్లో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచింది.ఆస్ట్రేలియా వర్సెస్ భారత్ మధ్య మొదటి %వాణ×% పెర్త్‌లో జరుగుతుంది. ఇది ఫాస్ట్ బౌలర్లకు అనుకూలమైన మైదానం. ఈ మ్యాచ్ ఆప్టస్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మైదానంలో ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు జరిగాయి. సగటు మొదటి ఇన్నింగ్స్ స్కోరు 183, సగటు రెండవ ఇన్నింగ్స్ స్కోరు 181గా ఉంది.

ఈ మైదానంలో బ్యాటర్లకు కష్టమైన ప్రారంభం ఉంటుంది. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయడం ఈ పిచ్‌పై ప్రయోజనకరంగా ఉంటుంది.

ఆస్ట్రేలియా, భారత్ మధ్య జరిగే తొలి వన్డేలో ఎవరు ఎక్కువ పరుగులు చేస్తారు?

మిచెల్ మార్ష్ : అతను ఆస్ట్రేలియా జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. మంచి ఫామ్‌లో ఉన్నాడు. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో అతను బాగా బ్యాటింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో కూడా అతను మంచి ఇన్నింగ్స్ ఆడగలడు.

విరాట్ కోహ్లీ : చాలా కాలం తర్వాత అతను జట్టులోకి తిరిగి వస్తున్నాడు. అతనికి ఆస్ట్రేలియాపై బలమైన రికార్డు ఉంది. ఈ మ్యాచ్‌లో అతను భారీ ఇన్నింగ్స్ ఆడగలడు.

ఆస్ట్రేలియా ఇండియా 1వ వన్డే: ఎవరు ఎక్కువ వికెట్లు తీస్తారు?

అర్ష్‌దీప్ సింగ్ : ఆస్ట్రేలియా తో జరిగిన %వాణ×% సిరీస్‌లో అతను బాగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో కూడా అతను 2-3 వికెట్లు తీయగలడు.

బెన్ ద్వార్షుయిస్: ఆస్ట్రేలియా తరపున స్థిరంగా వికెట్లు తీసే బౌలర్. అతను తన గత




మూడు మ్యాచ్‌లలో ఐదు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో కూడా అతను వికెట్లు తీయగలడు.

ఇండియా ఆస్ట్రేలియా తొలి వన్డే అంచనా: ఏ జట్టు గెలుస్తుంది?

ఈ తొలి మ్యాచ్‌లో టీం ఇండియా విజయం సాధించవచ్చు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ పాట్ కమ్మిన్స్, ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ ఈ సిరీస్‌కు దూరమయ్యారు. ఆడమ్ జంపా, అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్ కూడా మొదటి మ్యాచ్‌కు దూరంగా ఉంటారు.

మరోవైపు, టీం ఇండియా తన పూర్తి బలాన్ని బరిలోకి దింపుతుంది. రోహిత్ శర్మ వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్స్ టాప్ ఆర్డర్‌లో, విరాట్ కోహ్లీ మిడిల్ ఆర్డర్‌లో కనిపిస్తారు. ఆస్ట్రేలియాకు చెందిన మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్, మిచెల్ స్టార్క్ ఈ మ్యాచ్‌లో గణనీయమైన బాధ్యతను నిర్వర్తించనున్నారు.

ఆస్ట్రేలియా భారత్ 1వ వన్డే: రెండు జట్ల ప్లేయింగ్ ఎలెవన్ ఎవరు?

ఆస్ట్రేలియా : మిచెల్ మార్ష్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్, మార్నస్ లాబుస్చాగ్నే, జోష్ ఫిలిప్ (వికెట్ కీపర్), మిచెల్ ఓవెన్, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్, మాథ్యూ కుహ్నెమాన్

భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్-కెప్టెన్), అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్.

ఆస్ట్రేలియా భారత్ వన్డే సిరీస్ కోసం జట్లు:

ఆస్ట్రేలియా : మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమాన్, మార్నస్ లాబుస్చాగ్నే, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్, మాథ్యూ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్.

రెండవ మ్యాచ్ చేరనున్న ఆసీస్ ఆటగాళ్లు: ఆడమ్ జంపా, అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్.

భారత్ : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..